కరువు ప్రాంతంగా రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి

- పంటల బీమా పథకం వర్తింప చేయాలి
- ఎకరాకు రూ.30 వేలు పరిహారం అందించాలి
- పంట రుణాలు రద్దు చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వర్షాభావ పరిస్థితి వలన కరువు కోరల్లో చిక్కుకున్న బాధిత రైతాంగానికి ఆదుకొనుటకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రామలక్ష్మణ జంక్షన్ వద్ద గల కామ్రేడ్ ఎస్.ఆర్ దాసరి క్రాంతి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభం నాటి నుండి తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి మదుపులు పెట్టిన రైతాంగానికి ఎండుతున్న పంటలు చూసి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. సాగు నీరు అందించుటలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని ఆరోపించారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో సమగ్రమైన దర్యాప్తు జరిపి కరువు మండలాలను గుర్తించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటల భీమా పథకం అమలు చేసి,బ్యాంకులు ఇచ్చిన పంట రుణాలు రద్దు చేయాలని, ఎకరాకు రూ.30 వేలు నష్ట పరిహారం అందించాలి, రెండవ పంట సాగు చేయుటకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉచితంగా ఆర్బికేల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. కరువు ప్రాంతాల్లో కూలీలను ఆదుకొనుటకు 200 రోజులు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి,దినసరి వేతనం రూ.500లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు, ప్రజా నాట్య మండలి నాయకులు సాలే శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ, ఏ.పి. మత్స్యకార్మిక సంఘం నాయకులు నాగుల తవుడు, ఏ .పి.రైతు సంఘం జిల్లా కన్వీనర్ జీ.రామకృష్ణ, ఏ.పి.మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ పట్ట ప్రభావతి, నీలవేణి, టి.ఉషా, ఏ.జయసుధా తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ రోగులకు వరం... పరిశోధన కేంద్రం

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పద్మనాభపురం వద్ద నిర్మిస్తున్న 200 పడకల ఆసుపత్రితో పాటు కిడ్నీ పరిశోధన కేంద్రం కిడ్నీ రోగులకు వరమని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శుక్రవారం కిడ్నీ ఆసుపత్రికి వెళ్లే మార్గానికి రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంట పట్టణాల్లో చారిత్రాత్మగా ఈ నెల 23వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కాబోతున్న ఆసుపత్రికి రహదారి పనులకు భూమిపూజ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పలాస మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, డి.ఇ సునీల్‌కుమార్, ఎ.ఇ అవినాష్, పలాస మున్సిపల్ వైస్‌చైర్మన్లు బొర క్రిష్ణారావు, మీసాల సురేష్‌బాబు, వైసీపీ నాయకులు సనపల సింహాచలం, భవానీ, బడగల బల్లయ్య, పి.ప్రసాద్, దుర్గాశంకర్ పండా, గౌరీ త్యాడి, శిష్టి గోపి, అంబటి ఆనందరావు, బమ్మిడి సంతోష్, పోతనపల్లి హరి, మొదలవలస మన్మధ, రమణ, సవర సోమేశ్వరరావు, రోణంకి శ్రీనివాస్, గూన మన్మధ, పిచ్చుక అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్ళద్దాలు పంపిణీ

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డు సూదికొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అమలుచేస్తున్న వై.ఎస్.ఆర్ కంటి వెలుగు పథకంద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి తద్వారా విద్యార్థుల్లో దృష్టిలోపాన్ని గుర్తించారు. అవసరమైన విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్ళాద్దాలను వారికి ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలాస మండల విద్యాశాఖాధికారి సి.హెచ్. శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు మధు, ఎ.ఎన్.ఎం శ్రావణి, వైసీపీ నాయకులు శిష్టు గోపి, బడగల బల్లయ్య, అంబటి ఆనందరావులు పాల్గొన్నారు. అలాగే సూదికొండ 9వ సచివాలయం పరిధిలో 15న నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం కోసం సచివాలయంలో వార్డు కౌన్సిలర్ ప్రతినిధులు బడగల బల్లయ్య, శిష్టు గోపి, అంబటి ఆనందరావు ఆధ్వర్యంలో సిబ్బంది, వాలంటీర్లు, మెప్మా ఆర్.పిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత : లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్య కిరణ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు జలుమూరు శాఖ ఆధ్వర్యంలో హుస్సేన్ పురం గ్రామంలో "ప్రమాద బీమా సొమ్ము అందజేత కార్యక్రమం జరిగింది. హుస్సేన్ పురం గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంకు -జలుమూరు శాఖ ఖాతాదారుడు అయిన రెడ్డి లక్ష్మణ రావు గారికి ప్రమాదాశాత్తు శాశ్వత అంగ వైకల్యంనకు గురి కావటంతో ఎస్‌బీఐ-జనరల్ వారి ద్వారా ప్రమాద బీమా సొమ్ము ఇరవై లక్షలు రూపాయలు చెక్కు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా శ్రీకాకుళం జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం. సూర్య కిరణ్ పాల్గొని తన చేతులు మీదుగా ప్రమాదం వలన శాశ్వత అంగ వైకల్యం గురి అయిన ఖాతాదారుడు రెడ్డి లక్ష్మణరావుకి బ్యాంకు, రీజినల్ మేనేజర్ బి. రాఘవేంద్ర గారు సమక్షంలో చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంకు, జలుమూరు బ్రాంచి మేనేజర్ శ్రీ శరన్, నోడల్ ఆఫీసర్ శ్రీ వాసు, ఎస్‌బీఐ- జనరల్ టీమ్ సురేష్ వినీల్, రామ రావు, హుస్సేన్ పురం బ్యాంకు మిత్ర కుమారి, గ్రామ ప్రజలు పాల్గొనటం జరిగింది.

ఉపాధ్యాయులను అభినందించిన హెచ్ఎం

విశాలాంధ్ర-రణస్థలం : ఈనెల 7, 8 తేదీలలో మండల స్థాయి గ్రిక్స్ పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రణస్థలం నందు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో ఖోఖో ఆటలో సీనియర్ బాలికల విభాగంలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లంకపేట క్రీడాకారిణులను, వీరికి తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, రమణలను ప్రధానోపాధ్యాయురాలు బి.జయదేవి అభినందించారు. వీరికి పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్, పి రమణ, కెల్ల రమణ, మోహిని, కృప, సత్యనారాయణ, లక్ష్మణరావు, రాజు, తదితరులు అభినందించారు.

'చెకుముకి' టాలెంట్ టెస్ట్‌కు 2077మంది విధ్యార్ధులు హాజరు

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పాఠశాలకు చెందిన 8,9,10వ తరగతికి చెందిన విద్యార్థులు సుమారు 300మంది పరీక్ష వ్రాయగా, మండలంలోని 23 పాఠశాలల నుండి సుమారు 2,077 మంది విద్యార్థులు ఈ టాలెంట్ పరీక్ష వ్రాసారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పి.వెంకట రావు తెలిపారు. ఈనెల 30వ తేదీన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పరీక్ష వుంటుందని అన్నారు. పాఠశాల స్థాయిలో 8,9,10వ తరగతుల టాపర్స్ ముగ్గురు కలిసి పాఠశాల టీం, మండల స్థాయి పోటీకి ప్రతీ పాఠశాల నుండి పోటీకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సాయిశ్రీనివాస్‌శర్మ, రూపవతి, రాజేంద్రనాయుడు, లక్ష్మణరావు, స్వాతి, పలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గోవిందపురంలో జగనన్నే ఏపీకి ఎందుకు అవసరం కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : ఈమండలం గోవిందపురం పంచాయతీలో సర్పంచ్ వెయ్యిరామిరెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్కు జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి, జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. అలాగే నవరత్నాలు పథకాలతో నేరుగా ప్రజల అకౌంట్లోకి సంక్షేమ పథకాలు సంబంధించిన నిధులు చేరుతున్నాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి రావాలనేది ఈ రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటున్నారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, జడ్పీటీసి పాల వసంత రెడ్డి, మండల పిఏసిఎస్ అధ్యక్షులు కెళ్ళి జగన్ నాయకులు (గోవిందరావు), మండల వైకాపా పార్టీ అధ్యక్షులు జిరు బాబురావు, సచివాలయాల సంఘాల కన్వీనర్ల సంఘాల అధ్యక్షులు మోడీ భాస్కర్ రెడ్డి, సంతబొమ్మాలి మండలం ఎంపీడీవో సిహెచ్ ప్రేమలీల, సంతబొమ్మాలి మండలం వైకాపా యువ నాయకుడు రేయ్యి ప్రసాద్ రెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

రబీలో ఆరుతడి పంటలకు ప్రాధాన్యతనివ్వాలి : ఏవో

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: రబీలో ఆరుతడి పంటలను సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి ఎం. ఉషాకుమారి తెలిపారు. శుక్రవారం మండల స్థాయి మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం సింగుపురం-1 రైతు బరోసా కేంద్రంలో నిర్వహించారు. రబీలో నీటి పారుదల శాఖ నీటిని విడుదల చేయదు కనుక ఆరు తడి పంటలు అయిన చొడి, పెసర మినుము వంటి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. రబీ పంటలకు ఏ విత్తనాలు, ఎరువులు, ధాన్యం కొనుగోలు కోసం చర్చించారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఏ.ఈ శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ అధికారులు, వ్యవసాయశాఖ ఏ.ఈ.ఓ జె.ఎరుక నాయుడు, వీఏఏపీ. తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్డి శాంతిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు

విశాలాంధ్ర-పాతపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్కింగ్ జర్నలిస్టులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు క్యాబినెట్లో ఆమోదం తెలిపిన సందర్భంగా పాతపట్నం నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల జర్నలిస్టులు శుక్రవారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వానికి జర్నలిస్ట్ అండగా ఉండాలని ఆమె కోరారు. అనంతరం జర్నలిస్టులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా చూడాలి

విశాలాంధ్ర-కవిటి : విద్యార్థులు చిన్నతనం నుండే చెడు వ్యసనాలకు బానిస కాకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఏ.ఎస్.ఐ ఆర్.కూర్మారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కవిటిలో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, వారికి చైతన్యను కలిగించాలని సూచించారు. ముఖ్యంగా యుక్త వయసులో ఉన్నవారు చెడు వ్యసనాలకు బానిసలకు అవుతున్నారని అన్నారు. గంజాయి, గుట్కా వంటివి పాఠశాల పరిసరాలలో అమ్మకం ఉన్నట్లయితే పోలీస్ శాఖకు వెంటనే తెలియజేయాలని తెలిపారు. ప్రతీ పాఠశాల మాదకద్రవ్య పాఠశాలగా సూచిస్తూ పోస్టర్ పెట్టాలని మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రయివేటు పాఠశాల ప్రిన్సిపాల్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

రీసర్వే పనులలో పురోగతి చూపాలి

- సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ఇదే గొప్ప అవకాశం
- జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా రీ సర్వే పనులలో పురోగతి చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ఇదే గొప్ప అవకాశమని జిల్లా ఆయన అన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తో కలిసి ఆర్డీవోలు, తహసిల్దర్లతో కలెక్టర్ కార్యాలయంలో 132 చోట్ల జరుగుతున్న రీ సర్వే మూడవ దశ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులకు సిబ్బంది కొరత లేదని, ప్రతీ రోజూ ఒక్కో గ్రామంలో కనీసం 20 ఎకరాలకు తక్కువ కాకుండా క్షేత్ర స్థాయిలో సర్వే పూర్తి కావాల్సిందేనని స్పష్టం చేశారు. మొబైల్ మెజిస్ట్రేట్ బృందం సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చూపాలని, లేదంటే అప్పీల్స్ పెరిగే అవకాశం ఉందన్నారు. క్షేత్రస్థాయి రెవెన్యూ సర్వే అధికారులు సమన్వయంతో పనిచేసి పురోగతి చూపాలని చెప్పారు. మండలాల వారీగా చేపడుతున్న జి.టి సర్వే పనుల నిర్వహణపై ఈ సందర్భంగా ఆరా తీశారు. పనులపురోగతి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పనులు వేగవంతంగా జరిపేందుకు సిబ్బంది కావాలంటే ప్రక్క మండలాల నుండి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, ప్రత్యేక ఉప కలెక్టర్ జయదేవి, పద్మావతి, ఆర్డిఓలు సి హెచ్ రంగయ్య, భరత్ నాయక్, సర్వే అసిస్టెంట్ డైరక్టర్ అర్.విజయ్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్ లు, కలెక్టరెట్ ఏఓ. రాజేశ్వరరావు, సూపరింటెండెంట్లు సిబ్బంది హాజరయ్యారు.

మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఈనెల 17, 18, 19వ తేదీల్లో నంద్యాలలో జరిగే ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పట్టా ప్రభావతి పిలుపు నిచ్చారు. స్థానిక ఎన్ అర్ దాసరి క్రాంతి భవన్‌లో శుక్రవారం మహిళా సమాఖ్య జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడ చూసినా మహిళల మీద లైంగికంగా, శారీరకంగా దాడులు జరుగుతున్నాయని, మహిళా రక్షణకు ఎన్నో పోరాటాల ద్వారా చట్టాలు తీసుకు వచ్చినా మహిళల మీద దాడులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సమాఖ్య తరుపున మరిన్ని పోరాటాలుచేసి మహిళల రక్షణకు ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు. నంద్యాలలో జరిగే రాష్ట్ర మహా సభలలో జాతీయ, రాష్ట్ర మహిళా నాయకులు పాల్గొంటారని, ఈ సమావేశంలో మహిళల సమస్యల మీద చర్చించి, రక్షణకు మరిన్ని పోరాటాలు చెయ్యడానికి కార్యాచరణ రూపొందించటం జరుగుతుందన్నారు. ఈ మహా సభల్లో పెద్దఎత్తున మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

మహిళల హక్కుల కోసం పోరాడండి : సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బలగ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ మన ప్రాంతాల్లోనే మహిళల మీద, ఆడపిల్లల మీద అనేకరకాలుగా దాడులు జరుగుతున్నాయని వాటి పై మహిళా సమాఖ్య నాయకులు బాధితులకు దైర్యం చెప్పి వారి తరుపున పోరాడాలని కోరారు. మహిళా సమాఖ్య చరిత్ర గొప్పదని, ఎందరో అభాగ్యుల పక్షాన పోరాడి బాధితులకు న్యాయం జరిగే వరకూ అన్ని విధాలుగా అండగా ఉంటూ పోరాట పటిమ చూపిన ఘనత మహిళా సమాఖ్యకు ఉందన్నారు. కమ్యునిస్టుల అనుబంధ సంఘాలు ఎప్పుడూ ప్రజల పక్షానే పోరాడుతాయన్నారు. మహిళల రక్షణకు మీరు చేసే ప్రతీ పోరాటానికి సీపీఐ అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం బలగ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనింగ్ కమిటీ నీ ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా పట్టా ప్రభావతితోపాటు సభ్యులుగా రాములమ్మ, ఆరెలమ్మ, ఈశ్వరమ్మ, ధర్మవరపు అప్పల నరసమ్మ, ఎస్.లక్ష్మి, కె.ఆదిలక్ష్మి, అల్లాడ జయసుధ, ఎస్. నీలవేణి, అశ్విని, రాజులమ్మ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ-వారణాసి రైలు త్వరితగతిన ప్రారంభించాలి

- ఖుర్దా రోడ్ డీఆర్ఎంకు ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు వినతి
- రైల్వే డివిజన్ సమావేశంలో పలు సమస్యల ప్రస్తావన
- వందేభారత్ సహా వివిధ రైళ్ల ప్రాధాన్యతపై ప్రస్తావన

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఉత్తరాంధ్ర ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడేలా రైల్వేశాఖ మరిన్ని చర్యలు తీసుకోవాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. వివిధ రైళ్ల ప్రారంభం, పొడిగింపు, హాల్ట్, మౌలిక సదుపాయాల సమస్యలపై తూర్పు కోస్తా రైల్వే జీఎం సిన్హా మరియూ ఖుర్దా రోడ్డు డివిజన్ డీఆర్ఎం హెచ్ఎం బజ్వా అధ్యక్షతన శుక్రవారం జరిగిన డివిజన్ సమావేశంలో ఆయన ప్రస్తావించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విశాఖపట్నం-వారణాసి రైలు మంజూరు పట్ల జీ ఎం, డీఆర్ఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యచరణలో జాప్యం జరుగుతోందని, దీనిని నివారించి, త్వరితగతిన రైలును అందుబాటులోకి తీసుకురావాలని విన్నవించారు. అలాగే అమృత్ భారత్ పథకంలో ఎంపికైన పలాస రైల్వేస్టేషన్‌లో ఫుట్ ఓవర్ వంతెన సహా, ఆర్‌టీఓ, తాగునీరు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక సూచనలు, ప్రతిపాదనలు చేశారు. దీనివల్ల పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. హౌరా-యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్ఛాపురంలో స్టాపేజీ కల్పించాలని గత 10 ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆలస్యం చేస్తున్నారే తప్ప, అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

భువనేశ్వర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రోజూ నడపాలి... శ్రీకాకుళం జిల్లా మీదుగా వారానికి 2 రోజులు రాకపోకలు సాగిస్తున్న భువనేశ్వర్ - తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను రోజూ నడపాలని ఎంపీ విన్నవించారు. జిల్లాలోని ప్రధాన రైల్వే స్టేషన్లలో దీనికి హాల్టింగ్ కల్పించడం ద్వారా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ కోచ్‌లు, జనరల్ బోగీల సంఖ్య పెంచాలని కోరారు. దీనితోపాటు విశాఖ-పలాస మెమూ రైలు ఇచ్ఛాపురం వరకు, భువనేశ్వర్ - పలాస రైలును శ్రీకాకుళం వరకు పొడిగించాలని విన్నవించారు. ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్న సెమీ హైస్పీడ్ రైలు వందేభారత్‌ను విశాఖ-భువనేశ్వర్ మధ్య ప్రారంభించాల్సిన ప్రాధాన్యతను వివరించారు. పలాస, మందస, బారువ, సోంపేట, ఇచ్ఛాపురం, జాడుపూడి రైల్వేస్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పన, రైళ్ల హాల్టింగ్ సౌకర్యంపై ప్రస్తావించారు. డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన డీఆర్ఎం ఉన్నతాధికారుల దృష్టికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపినట్లు ఎంపీ తెలిపారు.

వైసీపీ ప్రభుత్వాన్ని అసహ్యించుకుంటున్న ప్రజలు

రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి శిరీషా

విశాలాంధ్ర-పలాస : వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలనను ప్రజలు అసహ్యించుకుంటున్నారని రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా అన్నారు. శుక్రవారం పలాస టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదుడుతో వైసీపీ 52 నెలల పాలనలో ఒక్కొక్క కుటుంబంపై ప్రభుత్వం మోపిన అదనపు భారం రూ.8,25,549 లక్షల రూపాయలు విద్యుత్ చార్జీలు పెంచి పేదల నెత్తిపై 57వేల కోట్ల రూపాయలు భారం మోపారని, అయినా కరెంట్ కోతలు ఆగలేదని అన్నారు. బినామీలకు రూ.2.2 లక్షల కోట్ల విద్యుత్ కాంట్రాక్టర్లు జగన్మోహనరెడ్డి అప్పనంగా అప్పగించారని, స్మార్ట్ మీటర్లు విద్యుత్ పరికరాల కొనుగోళ్లల్లో ఒటూ.15 వేల కోట్ల రూపాయలు కమిషన్ రూపంలో తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసిందని ఆరోపించారు. ఇక నాసిరకం మద్యం రాష్ట్రంలో ఎరులై పారుతోందని, వాటిని పోసి 35 లక్షల మందిని రోగాల బారిన పడేస్తే అందులో 30వేల మంది ప్రాణాలు పోవడంతో వారి భార్యల మాంగల్యాలు మంట కలిసాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం అమ్మకాల్లో కమిషన్ క్రింద లక్ష కోట్ల రూపాయలు తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసిందన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుందని, దీంతో యువత నిర్వీర్యమవు తుందని అన్నారు. ఆరోగ్య వ్యవస్థను లోపాలను కప్పిపుచ్చేందుకు ఆరోగ్య సురక్ష పేరుతో ముఖ్యమంత్రి జగన్ నాటకాలాడుతున్నారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో ఉన్న ఇసుక విధానం రద్దు చేసి 4 రేట్లు ఇసుక రేట్లు పెంచి భవన నిర్మాణ రంగాన్ని కుప్పకూల్చారని, 125 వృత్తులు వ్యాపారాలను దెబ్బతీసారని, దీంతో 35 లక్షల భవన నిర్మాణ కార్మికుల పొట్టలు కొట్టారని ఆరోపించారు. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేస్తూ ప్రజాధనానికి నవరంధ్రాలు చేశారని ఎద్దేవా చేశారు. ఎస్టీ, ఎస్సీ, బి.సి, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్షా 14 వేల కోట్లు దారి మళ్లించారని, అన్నా క్యాంటీన్, పసుపు కుంకుమ, నిరుద్యోగ భృతి, పండుగ కానుకల వంటి 120 సంక్షేమ పథకాలు రద్దు చేశారన్నారు. 2.30 లక్షల ఉద్యోగ భర్తీపై మాట తప్పాదని, ప్రత్యేక హోదాపై మడం తిప్పాదని ఎద్దేవా చేశారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, జైల నిర్భందాలు నిత్యకృత్యామయ్యాయని, త్వరలో జరిగే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేద్దాం

మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : ఈనెల 15వ తేదీన జరగబోయే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేద్దామని మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన కార్యకర్తలుతో మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళ వైసిపి పాలనలో ప్రజలకు జరిగిన మంచిని చెప్పేందుకు పార్టీ పెద్దలు, రాష్ట్ర మంత్రులు వస్తున్న ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాల్సిన అవసరం అందరిపైనా ఉందని తెలిపారు. ఈ బస్సు యాత్ర మబగాం గ్రామం నుండి ప్రారంభమై కిళ్ళాం, ఈదులవలస జంక్షన్ మీదుగా నరసన్నపేట పట్టణానికి చేరుకుంటుందని అన్నారు. అనంతరం బిసి సెల్ జోనల్ ఇంఛార్జ్, పోలాకి జెడ్పిటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ నరసన్నపేటలో వైసిపి జైత్రయాత్ర ఈ సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతంతోనే ప్రారంభమవ్వాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతతో పనిచేసి బస్సుయాత్ర విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్, కరిమి రాజేశ్వరరావు, ఎంపిపిలు, ఆరంగి మురళీధర్, వాన గోపి, కార్పొరేషన్ చైర్మన్ల ప్రతినిధులు, పంగ బావాజీనాయుడు, కెసిహెచ్‌బి.గుప్తా, రాజాపు అప్పన్న, మేజర్ పంచాయితీ సర్పంచ్, బుర్లి శంకరరావు, వైసిపి ప్రతినిధులు, తంగుడు జోగారావు, పుట్టా ఆదిలక్ష్మీ, సదాశివుని కృష్ణ రఘుపాత్రుని శ్రీధర్, కనపల శేఖర్‌రావు, ముద్దాడ బైరాగినాయుడు, పోలాకి నర్సింహామూర్తి, కనుసు సీతారాం, లుకులాపు రవికుమార్, కణితి కృష్ణారావు, వైశ్యరాజు కేశవరాజు, దండి జయప్రకాష్, వరుదు వంశీకృష్ణ పాల్గొన్నారు.

సమాజం కోసం పాటుపడేది జనసేనే..

- వైసిపి పాలనకు చరమగీతం పాడాలి
- రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్‌కు సన్మానం

విశాలాంధ్ర-ఆమదాలవలస : నవ సమాజ నిర్మాణం కోసం పాటుపడేది జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరుగుతుందని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహనరావు అన్నారు. ఆమదాలవలస ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లో నూతన రాజకీయ వాతావరణాన్ని నెలకొల్పే దిశగా తెలుగుదేశం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరించారు. వైసిపి దుష్టపాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన పిసిని చంద్రమోహన్‌కు జనసేన సీనియర్ నాయకులు పాత్రుని పాపారావు తూర్పు కాపు రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు కొల్లి జయరాములు ఆధ్వర్యంలో జన సైనికులు ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ టిడిపి జనసేన కలిసి సమన్వయంతో పనిచేసి వైసీపీ పాలనను అంతమొందించాలని పిలుపునిచ్చారు. బస్సు యాత్ర పేరున జనాలను డ్వాక్రా మహిళలను వైసీపీ నాయకులు ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని తిరిగి వాటిని పునర్నిర్మాణం చేపట్టాల్సిన బాధ్యత తెలుగుదేశం జనసేనలో తీసుకున్నాయన్నారు. పాత్రుని పాపారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిరంతరం జనం కోసం శ్రమించే వ్యక్తి ని అన్నారు. అటువంటి నాయకుని వద్ద పని చేయటం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా పిసిని చంద్ర మోహన్ రావు రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సంద ర్భంగా ఫంక్షన్ హాల్లో సన్మానం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సరుబుజ్జిల మండల పార్టీ అధ్యక్షులు పైడి మురళీ మోహన్,పొందూరు మండల అధ్యక్షులు యలకల రమణ, ఎంపిటిసి అంపిలి విక్రం, కొంచాడ సూర్య, తోట సునీత, సుశీల, మజ్జి రాంబాబు, మామిడి సత్యనారాయణ, సీపన రమేష్, రుంకు అనంత్, తూలుగు సతీష్, గార బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణే ధ్యేయంగా దిశా యాప్

విశాలాంధ్ర-కవిటి : మహిళలకు రక్షణే ధ్యేయంగా దిశా యాప్ పనిచేస్తుందని ఏఎస్ఐ ఆర్.కుర్మారావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కవిటి పోలీస్ స్టేషన్ వద్ద మహిళలకు దిశ యాప్‌పై ఏఎస్ఐ కుర్మారావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు దిశయాప్ రిజిస్ట్రేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మొబైల్‌లో దిశ యాప్‌ను డౌన్ లోడింగ్ చేయించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు చాకిపల్లి విద్యార్థులు

విశాలాంధ్ర-టెక్కలి : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ చెస్ పోటీలకు టెక్కలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిపల్లి విద్యార్థులు ఎంపిక అయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు బాడాన నారాయణరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ చెస్ అండర్ 14 ఇయర్స్ పోటీలకు జిల్లా ఉన్నత పాఠశాల చాకిపల్లి 7 వ తరగతి విద్యార్థి రావాడ ప్రదీప్ ఎంపిక అయ్యారని ఎంపిక ఆయన విద్యార్థి కృష్ణాజిల్లా లోని విజయవాడనగరం కే.బి.సి జెడ్పిహెచ్ఎస్ పడమటలో ఈనెల 11 తేది నుండి 13 వరకు జరగబోయే చెస్ క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు ప్రధానోపాధ్యాయులు ఎం. అనురాధ, పి.జగదీశ్వరరావు, కె.దాలయ్య, కే.నారాయణరావు, పి.చిన్నారావు, పి.ఋషి, బి.ఆనంద్ రావు, కే.సుధారాణి, సిహెచ్.భారతి, టి.వైకుంఠ రావు, ఎస్ .దుర్గారావు, ఎం.మోహిని, వ్యాయామ ఉపాధ్యాయుడు బాడాన నారాయణరావు, పీఈటి రమేష్, క్రాంతి, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

సంక్షేమ పాలనతో లక్షలాది కుటుంబాల్లో వెలుగులు

- గడప వద్దకే పాలన తెచ్చిన గొప్ప మనసున్న మారాజు సీఎం జగన్
ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-బూర్జ : ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మనసుతో పరిపాలన సాగిస్తున్న సీఎం జగన్ మనసున్న మారాజు అని, గడప వద్దకే మంచి పాలన తీసుకువచ్చిన ఆయన దేశంలోనే అత్యుత్తమ సీఎంగా చరిత్ర సృష్టించారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు . బూర్జ మండలం చిన్న లంకాం గ్రామంలో గడవగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పార్టీ కేడర్ తో అధికారుల సమక్షంలో నిర్వహించరు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోను దైవంగా భావించి అందులో హామీలను ఇప్పటికే 99 శాతం అమలు చేయడంతో పాటు, హామీ ఇవ్వని ఎన్నో అంశాలను సైతం పరిష్కరించారని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ఏపీ నిలిచిందని అన్నారు. పెన్షన్ల పెంపు మొదలుకొని, లక్షలాది ఉద్యోగాల కల్పన, రైతు భరోసా, అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, నాడు- నేడు, విప్లవాత్మక మార్పులతో ఆరోగ్యశ్రీ,, వైయస్సార్ వాహన మిత్ర, చేయూత, మత్స్యకార భరోసా, కాపు నేస్తం లాంటి ఎన్నో కార్యక్రమాలు లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. కులం, మతం, పార్టీ, ప్రాంతం చూడకుండా నవరత్నాలు పేరుతో పేదలందరికీ ఇండ్లు అందజేసి దేశ వ్యాప్తంగా సీఎం మన్ననలు పొందారని చెప్పారు. సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు గ్రామ స్వరాజ్యానికి నాంది పలికాయన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లోనూ వైసిపి అఖండ విజయం సాధించడం ప్రభుత్వం పట్ల ప్రజలకున్న గట్టి నమ్మకాన్ని తెలియజేసినట్లు అయిందన్నారు. అదే విధంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకొనే ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. అంతకు మునుపు మధ్యాహ్న భోజనం పథకం వంట పాత్రలను అందజేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రా%శీ% వద్ద పిల్లలతో కాసేపు ముచ్చటించారు. ఈ

కార్యక్రమంలో జడ్పిటిసి బెజ్జపురం రామారావు, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర టిట్కో డైరెక్టర్ కండవు గోవిందరావు వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమ నాయుడు, మండల పార్టీ కన్వీనర్ ఇసాయి వెంకట్రావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు స్థానిక ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, స్థానిక సర్పంచ్ సీర ప్రభావతి, స్థానిక నాయకులు బింగి కృష్ణ, సీర రంగారావు, బత్న కృష్ణ మూర్తి, కొయ్యన జగన్నాధం, సీర ఢిల్లీ, సాయిబు నాయుడు, గోవిందరావు తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ఏడాది పొడవునా 'కారా' శత జయంతి ఉత్సవాలు

కథా నిలయంలో కవులు, రచయితల నిర్ణయం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : కథల మాస్టారు కాళీపట్నం రామారావు మాస్టారు శతజయంతి ఉత్సవాలను ఏడాది పొడవునా నిర్వహించాలని గురువారం రాత్రి స్థానిక కథానియంలో జరిగిన కవులు, రచయితలు, కళాకారులు, మాస్టారి అభిమానులు సమావేశమై నిర్ణయించారు. ఈ సమావేశమే శతజయంతి ఉత్సవ ప్రారంభమని అధ్యక్షత వహించిన ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు ప్రకటించారు. తినే ప్రతి మెతుకు అరిగే వరకు పనిచేయాలని, తీసుకునే ప్రతి రూపాయికి రుణం తీర్చుకోవాలని మాస్టారు చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు. సుఖాలు కాదు, సౌకర్యాలు ముఖ్యమని మాస్టారు చెబుతూ, రచయితగా, వ్యక్తిగా అలాగే జీవించారని గుర్తు చేశారు. రచనలపై వచ్చిన డబ్బును దాచుకోవాలనే భావన ఆయనకు ఏనాడు రాలేదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో తెలుగు సాహిత్యానికి, శ్రీకాకుళం మాండలికానికి సంబంధించిన సదస్సులు, చర్చల నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర యూనివర్సిటీని కళింగాంధ్ర యూనివర్సిటీగా పేరు మార్చాలని అప్పలనాయుడు సూచించారు. యూనివర్సిటీలో తెలంగాణ సాహిత్యంపై చర్చలు జరగాలని, శ్రీకాకుళం మాండలికంపై ఇతర ప్రాంతాలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సాహిత్య స్పృహ, అవగాహనగల వారితో కొన్ని పనులు చేయించాలని కోరారు. ఈ విషయంలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు సహకారం తీసుకోవాలని ప్రతిపాదించారు. కారా మాస్టారుకు అవార్డులపట్ల ఆసక్తి లేకపోయినా, ఆయన స్మారకార్థం శతజయంతి ఉత్సవాల ముగింపునాడు ఆయన పేరుతో సాహిత్య పురస్కారం ప్రధానం చేయాలని అట్టాడ చేసిన ప్రతిపాదనకు సమావేశం ఏకగ్రీవంగా మద్దతు పలికింది. ముఖ్యఅతిథిగా సమావేశానికి రాలేకపోయిన, ప్రముఖ రచయిత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ పంపించిన సందేశాన్ని అప్పలనాయుడు చదివి వినిపించారు. శత జయంతి ఉత్సవాల నిర్వహణకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, జయంతి కార్యక్రమాలు, మాస్టారికి సంబంధించిన వ్యాసాలతో ఒక ప్రత్యేక సంచిక కూడా తీసుకురావాలని విజయభాస్కర్ సూచించారు. యూనివర్సిటీలలో సదస్సులు నిర్వహించాలని చెప్పారు. ప్రముఖ రచయిత గంటేడ గౌరునాయుడు మాట్లాడుతూ, సామాజిక రుణం ఉద్యోగులు తీర్చుకోవాలని కోరారు. కారా మాస్టారు సాహిత్యం వ్యక్తిత్వం విడదీయలేనివని అన్నారు. అరసం రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యులు నల్లి ధర్మారావు మాట్లాడుతూ, నాగావళి వంతెన పై ఉన్న తేజోమూర్తుల విగ్రహాల మార్గంలో కారా మాస్టారు విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ బాధ్యత జిల్లా అధికార యంత్రాంగమే తీసుకోవాలని కోరారు. మాస్టారి తనయుడు ప్రసాద్ రావు మాట్లాడుతూ, నది లాంటిది జీవితం, ప్రవహిస్తున్న ఇరు తీరాలను సస్యశ్యామలం చేస్తుందని, జీవిస్తున్న మానవులు కూడా నదిని ఆదర్శంగా తీసుకోవాలని నాన్నగారు తరచూ చెబుతుండే వారిని గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో అనంతపురానికి చెందిన కథ రచయిత్రి, శ్రీకాకుళం ఎస్పీ మాతృమూర్తి బాలభారతమ్మ ప్రత్యేకంగా పాల్గొనడం అందరిని సంతోషపరిచింది. కదా నిలయము గురించి విన్న తర్వాత, వచ్చి చూడాలనే తపన కలిగిందని, చూసిన తర్వాత, ఇంత మహాకార్యాన్ని, భారాన్ని మాస్టారు ఎలా మోయగలిగారో అనిపించిందని, ఆశ్చర్యపరిచిందని ఆమె తన ప్రసంగంలో చెప్పారు. మాస్టారుకు సంబంధించిన ఏ కార్యక్రమానికైనా, తన వంతు ఆర్థిక సహాయం అందిస్తానని అన్నారు. సమావేశానికి విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ప్రముఖ కవులు, రచయితలు సిరికి స్వామి నాయుడు, పిల్లా తిరుపతిరావు, కంచరాన భుజంగారావు, చింతాడ రామచంద్ర రావు, దాసరి రామచంద్రరావు, గార రంగనాథం, అల్లి మోహనరావు, బుసకల రంగారావు భాగవతార్, ఎర్రమ్మ, జర్నలిస్టుల నాయకుడు ఎన్ ఈశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

సంక్షేమమే ధ్యేయం... అభివృద్ధే లక్ష్యం

- అందుకే జగన్ మళ్లీ రావాలి
- ఎంపీపీ డాక్టర్ దాసు

విశాలాంధ్ర-సోంపేట : రాష్ట్రంలో సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా మునుపెన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిరంతరం కృషి చేస్తున్నారని సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అన్నారు. జగన్ పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధనతో రాష్ట్రం ముందడుగు వేస్తుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా పలువురు కార్యకర్తలు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ వార్డు మెంబర్లతో కలిసి పలు వీధుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నింటికంటే అత్యంత విలువైన విద్యారంగాన్ని తీర్చిదిద్ది ప్రపంచ దేశాల్లో తెలుగు విద్యార్థులకు తలెత్తుకు తిరిగే పరిస్థితులు కల్పించాలన్న లక్ష్యంతో నాడు నేడు కార్యక్రమంలో

భాగంగా అత్యంత ఆకర్షణీయంగా పాఠశాలలను తీర్చిదిద్ది విద్యారంగానికి ఊతమిచ్చిన వైఎస్ జగన్ మళ్లీ రావాలని అన్నారు. కరోనాతో కుదేలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి పెట్టుబడులను విపరీతంగా ఆకర్షించి అనేక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకు వచ్చిన జగన్ మళ్లీ రావాలని అన్నారు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ మహమ్మారిని తరిమి కొట్టాలన్న ధ్యేయంతో పలాసలో 200 పడకలతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి హిరమండలం నుంచి వంశధార నది ద్వారా 700 కోట్ల రూపాయల శాశ్వత త్రాగునీటి పథకాన్ని పూర్తి చేయిస్తున్న జగన్ మళ్లీ రావాలని అన్నారు. ఎన్నడూ లేని స్థాయిలో రాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రారంభించిన జగన్ మళ్లీ రావాలని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో పరిపాలన ప్రారంభించిన జగన్ రాష్ట్రానికి అవసరమని అన్నారు. ఇప్పటికే లక్షలాది ఉద్యోగాలు కల్పించి మరిన్ని వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు త్వరలో ఇవ్వబోతున్న జగన్ ఎంతో అవసరమని అన్నారు. ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ పేదల పక్షపాతిగా పెత్తందారుల పట్ల సింహస్వప్నంగా నిరంతరం ప్రజల కోసం పరితపిస్తున్న జగన్ మళ్లీ రావాలని 3వేల రూపాయల పింఛను పథకాన్ని 1వ తారీఖుకే అందిస్తున్న జగన్ సేవలు ఎంతో అవసరమని అన్నారు.

వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అకౌంటింగ్ డే

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) శ్రీకాకుళం వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ అధ్యక్షతన అంతర్జాతీయ ఎకౌంటింగ్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.సురేఖ మాట్లాడుతూ ఆధునిక కాలంలో అకౌంటింగ్, ఆడిటింగ్‌కి విశేష ప్రాధాన్యత ఉందని నిత్యజీవితంలో అకౌంటింగ్ లేకుండా ఏ ఆర్థిక కార్యకలాపాలు జరగవని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన చార్టెడ్ అకౌంటెంట్ బరాటం శ్రీరామమూర్తి మాట్లాడుతూ మన సమాజానికి అకౌంటింగ్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థుల యొక్క సందేహాలను నివృత్తి చేశారు అకౌంటెంట్ డి. కృష్ణ చైతన్య మాట్లాడుతూ నూతన పోకడలు అభివృద్ధిని వివరిస్తూ, దేశ ఆర్థిక అభివృద్ధికి అకౌంటింగ్ ఏవిధంగా దోహదం చేస్తుందో తెలియజేశారు. కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగధిపతి హెచ్.లక్ష్మీపతి మాట్లాడుతూ అకౌంటింగ్ ఆవిర్భావము మరియు వాటి చరిత్రను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం.వి.సత్యనారాయణ, కళాశాల ఐక్య ఏ

సి కోఆర్డినేటర్ ఆర్ హరిత, ఆల్ మనీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సీహెచ్ రామమూర్తి, ఫిజిక్స్ లెక్చరర్ జైపాల్, తెలుగు విభాగధిపతి డాక్టర్ పివి రమణ, నారాయణరావు ఈకార్యక్రమ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.ఈశ్వరరావు, అరుణకుమారి, కే చిన్నారావు, కే వాసు, వీ. రజినీ తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డే రాష్ట్రానికి సీఎంగా మళ్ళీ కావాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హిరమండలం: 2019 ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మ్యేనిఫెస్టోలో పొందు పరచి ఇచ్చిన హామీ లన్ని శత శాతం అమలు పరిచిన సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇందు కే మళ్ళీ మళ్ళీ మన రాష్టానికి ముఖ్య మంత్రి గా ఉండాలని అందుకే మళ్ళీమళ్ళీ సీఎం జగనన్నే నని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శుక్రవారం మండలం లోని చొర్లంగి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు సీఎం కావాలి అనే కార్యక్రమం సచివాలయం అధికారులు, గ్రామ వాలంటీర్లు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన లబ్ధిదారులు లబ్ధి పొందిన

బోర్డును పరిశీలించి వైస్సార్సీపీ జెండా ను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలను జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించి అందించారన్నారు. ఇంకా సంక్షేమ ఫలాలు అందని లబ్ధిదారుల వివరాలను గ్రామ వాలంటీర్లు గృహ సారధులు, సచివాలయ కన్వీనర్‌లకు అందజేయాలని అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు అందజేయాలని, రాష్ట్రాన్ని ఇంతలా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి ఉన్నారంటే మన సీఎం జగనన్నే నని కొనియాడారు. మా నమ్మకం మన భవిష్యత్తు మన భరోసా నువ్వే జగనన్నా అని ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జై రెడ్డి శాంతి నాయకత్వం వర్ధిల్లాలని ప్రజలు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జెసిఎస్ మండల కన్వీనర్ ఎవి సురేష్, వైస్ ఎంపీపీ వంగ పల్ల సావిత్రి చిన్నారావు, సర్పంచ్ లు ధర్మాన లక్ష్మి శ్రీనివాస్ రావు, వంజరాపు ఆరుద్ర, చింతం నర్సింహా మూర్తి, అల్లు కృష్ణా రావు, నక్క ఆనంద్ రావు, ఎమ్ ఎల్ ఓ సి హెచ్ రాజా, ఎంపీడీఓ బి శైలజ, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్య పద్ధతిలో పంటలను సాగు చేసుకోవాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలం ముద్దాడ గ్రామంలో రైతులు చేత ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పంటలు సాగు చేసే విధానాలను చేయిస్తున్నారు. ఈసందర్భంగా సిబ్బంది నాగమణి, ధనలక్ష్మి మాట్లాడుతూ జీడి పంటలో మొక్క ఎదుగుదలకు మరియు గ్రోత్ రావదానికి అవసరమైన సేంద్రియ ఎరువులను పిచికారి చేయించామన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిల్లో పంటలను సాగు చేసుకోవడం వలన అధిక దిగబడును పొందవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు : మండలం గొటివాడ పంచాయితీ గొటివాడ బీసీ కాలనీలో 44,45 బూత్‌లలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గారంటీ అనే కార్యక్రమం బూత్ అధ్యక్షులు మొయ్యి.శ్రీనివాసరావు, మెండ సింహాచలం, ముద్ద.రాజు మరియు యూనిట్ ఇంఛార్జి బోడాల బాలకృష్ణ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో శిమ్మ. గోవిందరావు, ముత్త. పోలారావు, నేతింటి. రామారావు, యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థుల సంపూర్ణ వికాసానికి బీవీకే తోడ్పడుతుంది

విశాలాంధ్ర-కవిటి : విద్యార్థుల సంపూర్ణ వికాసానికి బీవీకే తోడ్పడుతుందని అఖిల భారత విద్యా భారతి కార్యకారిణీ సభ్యులు ఎం కాశీపతి అన్నారు. ఈమేరకు శుక్రవారం అఖిలభారత విద్యా భారతి కార్యకారిణీ సభ్యులు ఎం కాశీపతి జగతి, కవిటి, సిలగం పాఠశాల లను సందర్శించారు. ఈ సందర్భంగా కవిటి కొత్తూరు పాఠశాల లో వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతీయ విద్యా కేంద్రం విద్యతో పాటు ఆధారభూత విషయాలు,విద్యార్థులు సంపూర్ణ వికాసం కొరకు కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 42 పాఠశాలలు ఈ విధంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. అనంతరం ప్రబంధకారిణీ సభ్యులు తో సమావేశం ఏర్పాటు చేశారు.భారతీయవిద్యా కేంద్రం సముద్రతీర ప్రాంతం లో సేవా పాఠశాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా చిన్న కర్రీవాణిపాలెం గ్రామంలో సేవా పాఠశాల ను సందర్శన చేశారు. విద్యార్థులు ప్రదర్శనలు అబ్బుర పరిచాయి. అలాగే శారీరక, యోగ, సంగీతం, అంశాలు విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యాకేంద్రం డెవలప్మెంట్ ఆఫీసర్ వి కృష్ణమోహన్, శైస్మానిక్ ప్రముఖ్ ఎస్ వి ఎస్ సి హెచ్.శర్మ, దాసప్ప, డాక్టర్ రామారావు, భావన నారాయణ మూర్తి, ప్రభంధకారినీ సభ్యులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వినియోగదారులు తమకు ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక మండల విద్యాశాఖాధికారి సంపతిరావు అప్పలరాజు అన్నారు. శుక్రవారం స్థానిక మెయిన్‌రోడ్డుపై సివిల్‌సప్లై డిప్యూటీ తహసీల్దార్ కె. రాము స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులకు పలు హక్కులను కల్పించిందని వాటిని వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డబ్బీరు గోవిందరావు, ఉపాధ్యాయులు సామ సంజీవరావు, కొర్రాయి చలపతిరావు, రవికాంత్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం బారువ పంచాయతీ కొత్తూరు ప్రాథమికోన్నత పాఠశాలలో దీర్ఘకాలం సేవలందించి బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులను శుక్రవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బదిలీ ఉపాధ్యాయులు ఎం.ధనరాజు, కె.నీలకంఠం, ఎన్.నరహరి, పి.రవికుమార్‌లను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పి.రాజేశ్వరరావు, అమర లోకనాథం, అశోక్, హెచ్ఎం ఠాగూర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్ళద్దాలు పంపిణీ

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం జింకిభద్ర జిల్లా పరిషత్ పాఠశాలలో 12 మంది విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. దృష్టి సమస్యతో బాధపడుతున్న విద్యా ర్థులను గుర్తించి ఉచితంగా కళ్లాద్దాలు అందిం చడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తామాడ పద్మావతి, కంటి వైద్య నిపుణులు లక్ష్మణరావు, ఆరోగ్య సిబ్బంది శిరీష, ఈశ్వరమ్మ, నోములమ్మ, హెచ్ఎం వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-పలాస: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టిసారించాలని తద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు టి.చిట్టిబాబు అన్నారు. శుక్రవారం పలాస పాఠశాల క్రీడామైదానంలో గ్రిగ్స్ పోటీల్లో భాగంగా కబాడీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సర్వసాధారణమని, వాటిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సీనియర్ బాలుర విభాగంలో కాశీబుగ్గ ఉన్నత పాఠశాల, బొడ్డపాడు, జూనియర్ విభాగంలో రంగోయి ఉన్నత పాఠశాల, కాశీబుగ్గ ఉన్నత పాఠశాల క్రీడాకారులు, సీనియర్ బాలికల విభాగంలో ఎం.జె.పి పలాస, బొడ్డపాడు హైస్కూల్ విద్యార్థినీలు, జూనియర్ బాలికల విభాగంలో రంగోయి, ఎం.జె.పి పలాసలు విజయం సాధించి జోన్ మీట్‌కు అర్హత సాధించారని రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంయుక్త కార్యదర్శి పి.తవిటయ్య తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సహాయ కార్యదర్శి సి.హెచ్.పద్మలోచన, సంయుక్త కార్యదర్శి పైల గజేంద్ర, వ్యాయామ ఉపాధ్యాయులు బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావులు పాల్గొన్నారు. న్యాయనిర్ణితులుగా సి.హెచ్.రాంజీ, జె.నారాయణ, ఎన్.నాగరాజు, హరిలు వ్యవహరించారు.

బాల్య వివాహాలు చేయడం నేరం

పలాస జూనియర్ సివిల్ జడ్జి చక్రవర్తి

విశాలాంధ్ర-పలాస: బాల్య వివాహాలు చేయడం నేరమని, వాటిని ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని పలాస జూనియర్ సివిల్ జడ్జి చక్రవర్తి మల్లా అన్నారు. శుక్రవారం ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు పలాస బార్ అసోసియేషన్ మరియు మండల లీగల్ సర్వీస్ ఆథారిటీ ఆధ్వర్యంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చినబాడాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక హక్కులు, అదేశ సూత్రాల మధ్య గల తేడాలను విద్యార్థులకు వివరించారు. చిన్న వయస్సులోనే వివాహాలు చేయడం వలన అనేక సమస్యలను వారు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జి.ఎం.ఎస్.అనిల్‌రాజు, ఉపాధ్యక్షులు ఫైయాజ్ అహ్మద్ (ఘని), వి.రవికుమార్, బి.కామేశ్వర పట్నాయిక్, కోత రజనీకుమార్, కోర్టు సూపరింటెండెంట్ పాణిగ్రాహి, కోర్టు సిబ్బంది గోవింద్, సంజీవరావు, కోర్టు కానిస్టేబుల్ బి.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉమామహేశ్వరరావు, రెడ్డి క్రిష్ణమూర్తి, కె.గోవిందరాజులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

వ్యవసాయశాఖ సంచాలకులు తిరుమలరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన వరి ధాన్యం కొనుగోలు చేసినప్పుడు ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనలు తప్పక పాటించాలని టెక్కలి వ్యవసాయ సంచాలకులు బి.వి. తిరుమలరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక వ్యవసాయశాఖ ఏవో ఎస్. గోవిందరావు ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్‌లతో ధాన్యం కొనుగోలు పై ఇచ్చిన శిక్షణ కార్యాక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసినప్పుడు ధాన్యంలో తేమ 17శాతంకు మించరాదని, ధానంలో మట్టిబెడ్డలు, కవ్వ ఉండకుండ చూడాలని, తదితర అంశాలు, సూచనలు ఇచ్చారు. అలాగే రైతులకు ధాన్యం కొనుగోలు పై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుభరోసా మండల అధ్యక్షుడు వెలమల క్రిష్ణారావు, సీఎస్‌డీటీ కె. రాము, టీఏలు పి. విశాలాక్షి, ఎం. గౌతమి, ఏ. రామరాజులు పాల్గొన్నారు.

గోకయ్యవలస పాఠశాలకు క్రీడా సామగ్రి మంజూరు

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలోని వి.ఎన్.పురం పంచాయితీ గోకయ్యవలస గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా వంటసామాన్లు, విద్యార్థులు క్రీడా సామగ్రి ప్రభుత్వం మంజూరు చేసిందని పంచాయితీ సర్పంచ్, వుట్టా ఆదిలక్ష్మీ తెలిపారు. ఈ విషయమై మండల విద్యాశాఖాధికారి, ఉప్పాడ శాంతారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని 84ప్రభుత్వ పాఠశాలలకు, నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు, తామరాపల్లిలో బాలికల జూనియర్ రెసిడెన్షియల్ కళాశాలకు చెందిన విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆదినారాయణ, ఉపాధ్యాయురాలు, పద్మావతి, విద్యా కమిటీ ఛైర్మన్, బాలామణి, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై వినియోగదారులకు అవగాహన అవసరం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : వినియోగదారుల్లో చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని జిల్లా వినియోగదారుల ఫారం న్యాయమూర్తి ఆర్ చిరంజీవి అన్నారు. ప్రతి వస్తువు కొనుగోలు దారుడు వినియోగదారుడేనని, నాసిరకం వస్తువులు,అధిక బిల్లులు ఇచ్చే వ్యాపార సంస్థలపై వినియోగదారుల కోర్టును ఆశ్రయించవచ్చు అన్నారు. అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (అస్రా) ఆధ్వర్యంలో ఈనెల 24న న్యూఢిల్లీ కాన్స్టిట్యూషనల్ క్లబ్‌లో జరుగనున్న జాతీయ స్థాయి వినియోగదారుల హక్కుల అవగాహనా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను, బ్రోచర్ ను ఆయన తన చాంబర్ లో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఏడు రోడ్ల జంక్షన్ వద్ద జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షుడు గంజి ఎజ్రా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, అస్రా ప్రతినిధులు కె.పి.సారధి, లఖినేని రవికుమార్, పారామెడికల్ విద్యాసంస్థ అధినేత సురేష్ పండా, గణపతి జర్నలిస్ట్ సంఘాల నేతలు ఎస్ జోగినాయుడు డోల అప్పన్న ప్రవీణ్ టెంక శ్రీను, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర-హిరమండలం : జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక హిరమండలం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా ఎస్పీ స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించి, స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసుల వివరాలపై ఆరా తీశారు. దిశ రిజిస్ట్రేషన్ పై ఆరా తీసి పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్ చేయంచాలన్నారు. కోర్టులో పెండింగ్ ట్రైల్ లో ఉన్న కేసులలో సాక్షులను హాజరు పరుచుటలో పారదర్శకతను చూపించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలని, వీలైనన్ని ఎక్కువగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి రహదారి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రతను పరిశీలించి, సిబ్బంది యొక్క సమస్యలు తెలుసుకొని పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. హెచ్‌సి జగన్ మోహన్‌రావు పోలీస్ కానిస్టేబుల్‌లున్నారు.

డెంగ్యూపై అవగాహన

విశాలాంధ్ర-జలుమూరు : వైద్యాధికారులు మండలాన్ని సందర్శించి ప్రజలను ఉద్దేశించి మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని సూచించారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని నీటి నిల్వలను ఖాళీ చేయించి దోమల నివారణకు కృషి చేయాలని తెలియజేశారు. మలేరియా జ్వరం వచ్చినచో రోజు విడిచి రోజు జ్వరం తలనొప్పి ఒంటినొప్పి వణుకుతో కూడిన జ్వరం చెమట పట్టడం జరుగుతుందని, ఇది డెంగ్యూ వ్యాధి లక్షణాలలో జ్వరం తీవ్రంగా ఉండుట కీళ్ల నొప్పులు ఒంటిపై ఎర్రని దద్దుర్లు రావడం జరుగుతుందన్నారు. వైద్యాధికారులతో ఆశ కార్యకర్తలు ఉన్నారు.

వైభవంగా జడ్పిటిసి పాల వసంతరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలంలో హెచ్ఎన్ పేట వైకాపా పార్టీ కార్యాలయంలో మండల జడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి జన్మదిన వేడుకలు వైయస్సార్ పార్టీ శ్రేణుల మధ్య అంగరంగ వైభవంగా శుక్రవారం జరిగాయి. అభిమానుల మధ్య భారీ కేక్ ని కట్ చేసి స్వీట్ బాక్సును పంచిపెట్టారు. వసంత రెడ్డి గారి ని శాలువాలు పూలహారాలతో సన్మానించారు. ఈ కార్యక్రముమలో. నాలుగు. మండలాలు ఎంపీపీలు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు, వివిధ హెూదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొని మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మరెన్నో ఉన్నతమైన పదవులు ప్రజాప్రతినిధులు ఆశీర్వదించారు.

ఉద్దాన మణిహారం పలాస కిడ్నీ పరిశోధన కేంద్రం

కిడ్నీ ఆసుపత్రి ఏర్పాటుకు మంత్రి డా.సీదిరి కృషి అమోఘం
23న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డితో ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-పలాస : తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో జరగని అభివృద్ధి పనులు వైసీపీ ప్రభుత్వంలో జరుగుతుండడంతో పార్టీ అభిమానులు, శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల కాలంగా ప్రజలను మృత్యువాత పట్టిస్తున్న కిడ్నీ మహమ్మారిని కట్టడి చేయడంలో భాగంగా పలాస కేంద్రంగా కిడ్నీ ఆసుపత్రితోపాటు కిడ్నీ పరిశోధన కేంద్రాన్ని కిడ్నీ బాధితులకు అందుబాటులోకి తేవడం వైసీపీ ప్రభుత్వ విజయంగా వారు భావిస్తున్నారు. కిడ్నీ సంబంధిత బాధితులు గతంలో విశాఖ వంటి దూర ప్రాంతానికి వెళ్లి ఎంతో శ్రమ పడేవారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కిడ్నీ బాధితులకు స్థానికంగా ఉన్న ప్రభుత్వాసుపత్రుల్లోనే సేవలు అందిస్తున్నారు. పూర్వపు టెక్కలి, సోంపేట నియోజకవర్గాల నుంచి 2009లో పలాస నియోజకవర్గం ఏర్పడిన తరువాత గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు అలోచించని కిడ్నీ ఆసుపత్రి ఏర్పాటు వ్యవహారం వైసీపీ పాలనలో అంకురార్పణ జరిగి పలాస కేంద్రంలో ఏర్పాటు చేయడం ఉద్దాన ప్రాంత ప్రజల అదృష్టం. కిడ్నీ బాధితులకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజులు అండగా నిలిచి ప్రతి నెల పదివేల రూపాయలు పింఛనును ప్రభుత్వం చెల్లిస్తుండడం వంటి సేవలు మరువలేవని బాధితులు పేర్కొంటున్నారు. ఉద్దానం కిడ్నీ రోగులకు స్వాంతన కలిగించేందుకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పద్మనాభపురం వద్ద 50 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 200 పడకల ఆసుపత్రి, కిడ్నీ పరిశోధన కేంద్రం ఉద్దాన ప్రాంతానికి మణిహారం వంటిది. దీని ఏర్పాటుకు పలాస ఎమ్మెల్యే, రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషి అమోఘమని చెప్పవచ్చు. ప్రజా సంకల్ప యాత్రలో ఈ ప్రాంతంలో అడుగు పెట్టిన జగన్మోహనరెడ్డికి ఇక్కడ ప్రజల మృత్యుఘోష విన్నారని, కిడ్నీ మహమ్మారిని తరిమికొట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే పలాస నియోజకవర్గానికి 200 పడకల ఆసుపత్రితో పాటు కిడ్నీ పరిశోధన కేంద్రం, శుద్దజలం

ప్రాజెక్టు మంజూరు చేసి ఈ ప్రాంతానికి మానసిక పుత్రికలుగా అందజేశారు. కిడ్నీ ఆసుపత్రిని జూన్ 6వ తేదీ 2019లో శంకుస్థాపన చేసిన తరువాత కరోనా కాలంలో రెండేళ్లు పనులు నిలిచిపోయినప్పటికీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చొరవతో నిర్మాణ పనులు పూర్తి దశకు చేరుకొని ఈ నెల 23వ తేదీ ముఖ్యమంత్రి చేతుల మీదుగానే ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. కిడ్నీ ఆసుపత్రి భూమి పూజతో పాటు ప్రారంభోత్సవం కూడా కేవలం నాలుగేళ్లల్లో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పదవీ కాలంలోనే పూర్తి కావడం ఆయన కార్యదక్షతకు నిదర్శనమని ఉద్దాన ప్రాంతీయులు అభిప్రాయ పడుతున్నారు. దీనికి తోడు ఎస్.డి.పి, ఎస్.డి.ఎస్ నిధులు 700 కోట్ల రూపాయల నిధులతో ఉద్దాన సమగ్ర రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేసి ఉద్దాన పల్లపు గిరిజన ప్రాంతాలకు కలిగిన పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో గల 807 గ్రామాలకు ఇంటింటికి పైపులైన్ కొళాయిల ద్వారా శుద్దజలం అందించే బృహత్తర కార్యక్రమం కూడా పూర్తయింది. ఇటీవల దాని ట్రయిల్ రన్ కూడా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలోనే జరగడం విశేషం. హిరమండలం వద్ద వంశధార నది నుంచి మిగుల జలాలను మెళియాపుట్టి వద్ద శుద్ధి చేసి అక్కడ నుంచి పలాస నియోజకవర్గం బెండి, వెంకటాపురం, రంగోయి, కొండలోగాం ప్రాంతాల మెట్టలపై నిర్మిస్తున్న 150 కె.ఎల్ రిజర్వాయరు ట్యాంకర్లు నుంచి గ్రామాల్లోకి శుద్దజలం పంపిణీ జరుగుతుంది.

గత పాలకులకు ఎందుకు సాధ్యపడలేదు..? దశాబ్ధాలుగా ఉద్దాన ప్రాంత ప్రజలు కిడ్నీ మహమ్మారితో బాధ పడుతున్న గత ప్రభుత్వాలు వారిని ఆదుకునే పరిస్థితి కనిపించలేదని, ఏదో మొక్కుబడిగా ఉద్దాన ప్రాంతాలను నాయకులు పర్యటించి హామీలు ఇవ్వడానికే సరిపోయారని విమర్శలున్నాయి. 14 ఏళ్ల తెలుగుదేశం పాలన, 9 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ ముఖ్యమంత్రి చేయలేని పనిని వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన వెంటనే పలాస ప్రాంతంలో కిడ్నీ ఆసుపత్రితో పాటు పరిశోధన కేంద్రం ఏర్పాటుకు పలాస ఎమ్మెల్యే, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషి, పట్టుదల ఎంతో ఉంది. పాదయాత్ర సందర్భంగా కిడ్నీ రోగుల బాధలను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు స్వయంగా జగన్మోహనరెడ్డికి చూపించడం ఆయన స్పందించడం వెనువెంటనే జరిగిపోయాయి. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కిడ్నీ రోగులకు అండగా ఉంటానని, ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నెరవేర్చడం ఉద్దాన ప్రజల అదృష్టం. తెలుగుదేశం పాలనలో అప్పటి ఎమ్మెల్యే గౌతు శివాజీ, పలాస, సోంపేటలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసి కిడ్నీ రోగులకు ఎంతో సేవ చేశామని చెప్పుకున్నారు. అయితే కిడ్నీ మూలాలను కనుగొనేందుకు వాటిని పరిష్కారించే దిశగా చర్యలు తీసుకుంటేనే ఉద్దానం బాగుపడుతుందని ఆలోచించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చొరవ వలనే కిడ్నీ పరిశోధన కేంద్రం ఏర్పాటు అయిందని ఉద్దాన ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. గత పాలకులకు సాధ్య పడనిది వీరికి ఎలా సాధ్యపడిందని ప్రశ్నించుకుంటున్నారు. ఏదిఏమైనా రాష్ట్ర, దేశ స్థాయిలో పలాస కిడ్నీ పరిశోధన కేంద్రం వెనుక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషి ఎక్కువగా ఉందని, వారి పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతుండడంలో సందేహం లేదని కిడ్నీ బాధిత గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి

భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమంలో బోయిన గోవిందరాజులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రానికి స్వర్ణయుగం కావాలన్న, అభివృద్ధి చెందాలన్నా టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటువేయాలని రాష్ట్ర బిసి సాధికారిత కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళి మేజరు పంచాయతీ నాయిబ్రహ్మణుల వీదిలో ఇంటింటికి వెళ్ళి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను టిడిపి నాయకులతో కలిసి అందజేశారు. అలాగే ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానూ చేపట్టబోయే పథకాలు గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒకొక్కరికి ఏడాదికి రూ. 15వేలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500లు దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుగ్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా రూ. 20వేలు ఆర్థిక సహాయం తదితర సంక్షేమ పథకాలు అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నౌగాపు నాగరాజ, కమ్మకట్టు అప్పలరాజురెడ్డి, కోరాడ గోవింద, సకాలభక్తుల రాంకుమార్, కోరాడ చిన్న గోవింద, ఆను తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం హరిశ్చంద్రపురం పంచాయతీలో మాజీ ఎంపీటీసీ హనుమంతు అప్పలరాజు, చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడులో మాజీ సర్పంచ్ గొందు లక్ష్మణరావు ఆద్వర్యంలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

విద్యార్థుల మేధస్సుకు పదునుపెట్టేది చెకుముకి పోటీలు

విశాలాంధ్ర-సంతబమ్మాలి : విద్యార్థుల మేధస్సుకు. చెకుముకి పోటీలు పదును పెడతాయని జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి కుప్పిలి కామేశ్వరరావు, దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య అన్నారు. శుక్రవారం పాఠశాల స్థాయిలో ఉన్నత పాఠశాలలో దండు గోపాలపురం ఉన్నత పాఠశాలలో చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు, జిల్లాస్థాయి పోటీలు ఉంటాయని, ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కర్‌రావుతో పాటు, పలురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో ముందస్తు దీపావళి ఉత్సవాలు

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని పలు పాఠశాలలలో ముందస్తు దివాలి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలో గల శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎస్విజే విద్యాసంస్థలలో, మడియార పుట్టుగ ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు దివాలి ఉత్సవాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రిన్సిపాల్ వండి బిందు మాధవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే సత్యభామ వేషధారణతో నరకాసురుని వధించడం విద్యార్థులు అంతా మంది సాంప్రదాయ వస్త్రధారణలో వస్తు దివాలి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు దీపాలు వెలిగిస్తూ కాకరాలు చిచ్చుబుడ్లిలు వెలిగిస్తూ నరకాసురుని సత్యభామ వధించడం జరిగింది దీపావళి నరకాసురుని వధించుట విశిష్టత బిందు మాధవి విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గీత,ప్రణీత,శ్రావణి తో పాటు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు కోలాహలంగా పాల్గొన్నారు.అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.

ఎస్విజేలో.... మండల కేంద్రంలోని ఎస్విజే విద్యాసంస్థలలో ముందస్తు దివాలి ఉత్సవాల సందర్భంగా విద్యాసంస్థల ఆవరణంలో దీపావళి ముందుస్తూ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ వేషధరణతో అలరించారు.ఈ కార్యక్రమం ఎస్విజే విద్యాసంస్థల కరస్పాండెంట్ బి వి వి ప్రసాద్ రావు, పాఠశాల స్కూల్ మాస్టర్ బి. జగ్గారావు,బి జోష్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మడియార పుట్టుగలో... మండలంలోని మడియార పుట్టుగ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పి.జ్యోతి అధ్యక్షతన ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ మన జీవితాల్లో ఉండే కష్టాలు అనే చీకట్లను పారద్రోలి విజయాలు అనే వెలుతురులను సాధించాలని విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది డి.వెంకటేష్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచితంగా పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : విశాఖపట్టణానికి చెందిన జుత్తు జగ్గన్న మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల వితరణ చేపట్టింది. మండల విద్యా వనరుల కేంద్రంలో ఎం.ఈ.ఓ కె. అప్పారావుకు ట్రస్ట్ ప్రతినిధులు శుక్రవారం పుస్తకాలను అందజేసారు. సదరు పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు అందివ్వడం జరుగుతుందని ఎం.ఈ.ఓ స్పష్టం చేసారు. తెలుగు మాధ్యమానికి చెందిన 105, ఆంగ్ల మాధ్యమానికి చెందిన 67, ఇతర మాధ్యమాలకు చెందిన 31 పుస్తకాలను ట్రస్ట్ అధ్యక్షులు జుత్తు సింహాచలం, ఉపాధ్యక్షులు వై.శశిభూషణ్‌లు ఉచితంగా అందజేసారని, వాటిని మండలంలో 16 ఉన్నత పాఠశాలలకు బట్వాడా చేసి పదవ తరగతి విద్యార్థులకు అందివ్వడం జరుగుతుందని చెప్పారు.

లొంగిపోయిన హత్య నిందితులు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తరచూ కోడలితో జరిగే గొడవల నేపథ్యంలో విసుగు చెందిన అత్త మామలు కోడలిని కడతేర్చిన సంఘటన మండలంలో సంచలనం కల్గించింది. నీలాపు పుట్టుగ గ్రామంలో ఇటీవల ఓ వివాహిత మహిళ మృతిని ఆత్మహత్యగా భావించి కేసు నమోదు చేసిన పోలీసుల ధర్యాప్తు పూర్తవ్వకుండానే నిందితులు లొంగిపోయారు. లొంగిపోయిన ముగ్గురు నిందితులను అదుపులోనికి తీసుకున్న పోలీసు ఇన్‌స్పెక్టర్ ఈశ్వరచంద్ర ప్రసాద్, ఎస్సై కె. గోవిందరావులు శుక్రవారం మీడియా సమావేశాన్ని నిర్వహించి వివరాలు వెల్లడించి నిందితులను కోర్టులో హాజరుపరిచారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత నెలలో కేశుపురం పంచాయితీ నీలాపుపుట్టుగ గ్రామస్తురాలు నీలాపు మీనాకుమారి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని అత్త మయామలు నీలాపు అన్నపూర్ణ, జగ్గారావులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి అనుమానస్పద మృతిగా కేసు నమోదుతో ధర్యాప్తు ప్రారంభమైంది. మృతురాలి భర్త మోహనబాబు ఏడు నెలల క్రితం పనుల కోసం పోలాండ్ దేశం వెళ్ళి పోయాడు. అత్త మామలు, కోడలికి నిత్యం గొడవలు జరిగేవి. గత నెల 8వ తేదీన మరోసారి వాగ్వివాదం జరగడంతో మామ జగ్గారావు కోడలి తలపై కర్రతో బలంగా కొట్టాడు. ఆమె తేరుకుని మరోసారి గొడవ పడటంతో సహించలేని అత్తమామలు పీక నులిమి హత్యకు పాల్పడ్డారు. పక్కింటిలో ఉండే నీలాపు హేమారాజుకు తెలపగా ఆయన రక్తపు మరకలు తుడిచి, మృతురాలి ఒంటిపై ఉండే దుస్తులు మార్చి మంచంపై పడుకోబెట్టి ఆత్మహత్య చేసుకున్నట్లు కథను సృష్టించారు. త్వరలో పోస్టుమార్టం రిపోర్టు బహిర్గతం కాగలదని, ఏలాగో శిక్ష తప్పదని భావించిన నిందితులు గురువారం పోలీసుల వ్ద లొంగిపోయారు. కేసు ధర్యాప్తులో పాల్గొన్న ఇన్‌ఛార్జి రూరల్ ఎస్సై కె.గోవిందరావు, హెచ్.సి రమణ, కానిస్టేబుళ్ళు కిరణ్, అనూష, రామారావు, కనకమ్మలు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

పనిచేసే ముఖ్యమంత్రికి మరోసారి పట్టం కడదాం : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : నవరత్న పథకాలు ద్వారా ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తేనే పేద ప్రజలు సుఖ సంతోషాలతో ఉండగలరని సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సరుబుజ్జిలి మండలం పెద్ద సవలాపురం గ్రామంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సభాపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సచివాలయం పరిధిలో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన ప్రచార బోర్డు ను ప్రజాప్రతినిధులుతో కలసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో కరోనా సమయంలో కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను యథావిధిగా అమలు చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చి పేద ప్రజల జీవితాలకు భరోసా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ కుమార్ ఎంపీపీ ప్రతినిది కే వి జి సత్యనారాయణ, జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ శివానంద బాబు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బేవర కృష్ణవేణి, మండల సచివాలయాల కోఆర్డినేటర్ రవి కాంత్, బీసీ సెల్ డైరెక్టర్ మూడడ్ల రవణ, ఎస్సీ సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, జిల్లా వైయస్సార్ పార్టీ కన్వీనర్ బాన్నా రాము, స్థానిక నాయకులు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బద్రి రామారావు, కోరాడ కృష్ణారావు, కోరాడ బైరాగి నాయుడు, గొంతి ఈశ్వరరావు తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

విశాలాంధ్ర-పలాస: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని మేధా హైస్కూల్ కరస్పాండెంట్ ఐ.సోమేశ్వరరావు, గురుకుల విద్యాలయం కరస్పాండెంట్ కె.అశోక్‌వర్ధన్‌లు అన్నారు. శుక్రవారం శ్రీసాయిశిరిషా డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు ఇదే సరైన సమయమని, డిగ్రీ చదువులను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి విద్యార్థి చదువుపై దృష్టిసారించాలని సూచించారు. విద్యార్థులు చెడిపోవాలన్నా బాగుపడాలన్నా ఈ వయస్సులోనే జరుగుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి తాము అనుకున్న మార్గాన్ని ఎంచుకొని ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీసాయి శిరీషా డిగ్రీ కళాశాల డైరెక్టర్ కె.శాంతారావు, బి.చంద్రశేఖర్‌తో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాధవరావు కుటుంబానికి రూ. 1.34 లక్షలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలోగల పొడుగుపాడు గ్రామానికి చెందిన మెట్ట మాధవరావు(43) ఇటీవల గుండెపోటుతో మృతిచెందడంతో ఆకుటుంబానికి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు నూక సత్యరాజు ఆద్వర్యంలో గ్రామ పెద్దలు శుక్రవారం రూ. 1,34,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ నూక సత్యరాజు, డాక్టర్. మెట్ట పాపారావు, మెట్ట రామారావుతోపాటు గ్రామంలో ఉన్న ఉద్యోగులు, యువకులు పెద్దలు అందరూ కలిసి రూ. 1,34,000 నగదును అతని భార్యకు అందించారు. ఈ కార్యక్రమం స్థానిక పెద్దలు సింగూరు వాసు, అన్నెపు భాస్కర్‌రావు, మెట్ట గడ్డయ్య, టీర్లంగి చిన్నప్ప, ఎండ మురళి, మెట్ట తులసిరావు, రమేష్, గ్రామస్తులు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన మెట్ట మాధవరావు అకాల మరణం చెందడంతో వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నందున దాతలు ఆర్థిక సహాయం అందజేయాలని పలువురు కోరుతున్నారు.

సంతబొమ్మాళిలో చెకుముకి పోటీలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ సైన్స్ దినోత్సవము రోజు చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్ష నిర్వహణలో భాగంగా గవర్నమెంట్ హైస్కూల్ సంతబొమ్మాళిలో మండల విద్యాశాఖ అధికారి జే.చిన్నవాడు, ప్రధానోపాధ్యాయులు బి.కామరాజు అధ్వర్యంలో. పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు సైన్స్ పట్ల అభివృద్ధి పెంచుకొని శాస్త్రవేత్తలుగా నిలవాలని కోరారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు మాట్లాడుతూ, నిత్యజీవితంలో ఎదురైన సమస్యలకు సైన్స్ పరిష్కారాలు కనుగొంటుందని, చాందశాలతో సతమతమైన మానవాళికి సైన్స్ వెలుగును చూపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు బి.వెంకటరమణ, ఏ.మోహన్‌రావు, చలపాక వెంకటరమణ, వెంకట్రావు, కే.జోగారావు, టీ.జయరాం డి.సుగుణవతి పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకొనేందుకే పల్లెనిద్ర

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకురాలు కృపారాణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : క్షేత్ర స్థాయిలో ప్రజలు పడుతున్న బాధలను, పరిస్థితులను స్వయంగా పరిశీలించి అక్కడకక్కడే పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పల్లినిద్ర కార్యక్రమం చేపట్టారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకురాలు, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి అన్నారు. అమె శుక్రవారం మండలం కొత్తపేట పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు అధ్వర్యంలో జరిగిన పల్లినిద్ర కార్యక్రమంలో అమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం, పరిష్కారానికి కృషి చేయడంలో ఎప్పుడు ముందుండే ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మరో వనూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులు పల్లినిద్ర ద్వారా గుర్తించి ఆ సమస్యలు వెంటనే పరిష్కరించటం జరుగుతుందని మండల స్థాయి నాయకుడు రాత్రి ఇక్కడే ఉండి ప్రజా సమస్యలు తెలుసుకోవటం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమె సూచించారు. అంతకుముందు స్థానిక ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరావు, రాష్ట్ర

కళింగకర్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరాజు, సర్పంచ్ రామపాత్రుని ముఖందరెడ్డి సావిత్రితో కలిసి పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామక్రిష్ణ, జేఎస్‌సీ కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, వైకాపా నాయకులు కవిటి రామరాజు, కాళ్ల సంజీవరావు, షేక్ రాజు, పేడాడ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథినే ముఖ్యమంత్రిని చేద్దాం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలలో భాగస్వామ్యం చేస్తు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి, సంక్షేమ సారథి వైఎస్ జగన్మోహన్ రెడ్డినే వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిని చేద్దామని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. 2024లో ఆంధ్రప్రదేశ్ కు వైఎస్ జగన్మోహన్ రెడ్డే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని మండలంలో గల వసుందర సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన సీఎం జగన్ వై ఏపి నీడ్ జగన్ అగైన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటికీ నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 33 రకాల పథకాలలో ప్రజలకు భాగస్వామ్యం చేస్తూ జగన్మోహన్ రెడ్డి ఆదుకొని 19కోట్ల 13లక్షల 69 వేల రూపాయల సహకారాన్ని అందించారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ఎక్కడ ఎటువంటి అవినీతి, వివక్షత లేకుండా, సామాజిక న్యాయం పాటించి పేదరిక నిర్మూలన చేపట్టి, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం కల్పించిన ఘనత ఒక్క సీఎం జగన్మోహన్ రెడ్డికి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతితో పాటు ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, సచివాలయ కన్వీనర్ జైమిని రావు, ఎంపీడీవో చంద్రకుమారి, ఏపిఎం లలిత, ఏపీవో రవి, స్థానిక సర్పంచ్ సలాన అప్పలనాయుడు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు సలాన చిట్టి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నరసన్నపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డే అవసరమని, జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయితీ సచివాలయం-1 పరిధిలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ 2019వ సంవత్సరంలో మొట్టమొదటి సారిగా ముఖ్యమంత్రిగా ఎన్నికైన జగన్మోహన్‌రెడ్డి భారతదేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నారని తెలిపారు. అలాగే ఏళ్ళ తరబడి అటానమస్‌గా వున్న ఆర్‌టిసి సంస్థను ప్రభుత్వంలోకి విలీనం చేశారని, 1998 డిఎస్సీ పాసైన నిరుద్యోగులకు, ఉపాధ్యాయులుగా ఉద్యోగం కల్పించారని, ఇటీవల రాష్ట్రంలో సుమారు 3వేల ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ వేసి, భర్తీ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టి గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని పథకాలు ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, సుడా చైర్మన్ ప్రతినిధి, కెసిహెచ్‌బి.గుప్తా, వైసిపి ప్రతినిధులు, సురంగి నర్శింగరావు, పొట్నూరు కృష్ణప్రసాద్, కనపల శేఖర్‌రావు, వైశ్యరాజు కేశవరాజు, చింతు రామారావు, లుకులాపు రవికుమార్, రాజాపు అప్పన్న, బోయిన బాలకృష్ణ, రమణసాహు పాల్గొన్నారు.

సిఎం దృష్టికి జీడి రైతు సమస్యలు

జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఈనెల 23న పలాస వస్తున్న సందర్భంగా జీడి రైతుల సమస్యలు, జీడి గిట్టుబాటు ధర కల్పించాలని సిఎం దృష్టికి తీసుకువెళ్లేందుకు జీడీ రైతులు సిద్ధం కావాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనారి మోహనరావు, జీడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కాశీబుగ్గలో శుక్రవారం జీడి రైతు సంఘం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడి పిక్కలు 80 కేజీ ల బస్తా 16,000 లు ధర నిర్ణయించి ఆర్ బి కె లు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పలాస కేంద్రంగా జీడి అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. కేరళ తరహాలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పిక్కలు కొనుగోలు చేసిన తరువాతనే విదేశీ పిక్కలు దిగుమతికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లక్ష సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడానికి సిద్ధం కావాలన్నారు. ఈ విషయం పై ముఖ్యమంత్రి స్పందించి సానుకూలంగా ప్రకటన చేయగలరని ఆశా భావం

వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి డా.సీదిరి అప్పలరాజు ఈ సందర్భంగా జీడి రైతులను ముఖ్యమంత్రిని కలిపించేందుకు చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో జీడి రైతుల సంఘం నాయకులు కె వినోద్ కుమార్, బి లక్ష్మీనారాయణ, యంపల్ల జోగారావు, యన్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ముఖ్యమంత్రి మళ్లీ జగన్మోహన్ రెడ్డినే కావాలి : ఎంపీపీ ప్రతినిధి కడియాల

విశాలాంధ్ర-కవిటి : సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపినందుకే రాష్ట్రానికి సీఎం జగన్ అవసరమని అన్ని వర్గాలప్రజలు కోరుకుంటున్నారని కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని బెజ్జిపుట్టుగ సచివాలయంలో స్థానిక సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మళ్ళీ సీఎం జగనే ఎందుకు కావాలంటే నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధితో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నికలు దగ్గరికి వస్తున్న తరుణంలో జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలన్న అంశంపైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు ఈ నాలుగన్నరేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చెప్పేందుకు ప్రజల దగ్గరికి వెళ్ళడానికి

సిద్ధపడుతున్న కార్యక్రమమన్నారు. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో చెప్పిన హామీలన్నింటిలో ఏమేమి నెరవేర్చాము, ఏ ఇంటికి ఏయే సంక్షేమ పథకాలు అందాయి అని ధైర్యంగా ప్రతి గడప కు వెల్లుచున్నామన్నారు. ప్రభుత్వం నవరత్నాల పథకం కింద అమ్మవడి,విద్యాదీవెన,వసతి దీవెన,వైఎస్సార్ ఆసరా, చేదోడు,వాహనమిత్ర, పింఛన్లు, నాడు నేడు,గడపగడప మన ప్రభుత్వం ద్వారా కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చడం జరిగిందని తెలిపారు. అర్హులైనప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధిని చేకూర్చినందునే వై నాట్ 175 అంటున్నామన్నారు.అయితే టిడిపి వాళ్ళు భవిష్యత్ కు గ్యారంటీ అనే కార్యక్రమం చేపడుతున్నారని,2014 ఎన్నికలప్పుడు ఒక మేనిఫెస్టో ని ఇచ్చి విజయం సాధించి ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారన్నారు.ఆ మ్యానిఫెస్టో లో ఎన్ని హామీలు నెరవేర్చారో ఫలానా వాళ్లకు ఫలానా మేలు చేశామని ప్రతి గడప కు కరపత్రాలను ఇచ్చే దమ్ము, ధైర్యం టిడిపికి ఉందా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో దూగానపుట్టుగ సర్పంచ్ దూగాన భద్రాచలం,వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య,ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య,మండల జెసిఎస్ అధ్యక్షులు జల్లు యుగంధర్, బిజీ పుట్టుగ సర్పంచ్ బద్రి ప్రకాష్,పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, వైయస్సార్ సిపి నాయకులు పీఎం తిలక్ ఎస్పీ ప్రవీణ్ పొట్టయ్య, మురపా లచ్చయ్య సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.